1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

Good for Health

Best for Readers

THE POWER OF RK PEN

సంపుటి : 03 సంచిక : 146 | బుధవారం 03 జూన్ 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

# మీ ఇష్టానికి మాట్లాడితే నేను భయపడాలా?



(షణ్ముఖ వెలుగు, హైదరాబాద్,జూన్ 02)

తెలంగాణపై తనకు ఎంతో ప్రేమ ఉందని, అది రాజకీయాలకు అతీతమైందని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తెలంగాణ ప్రజలు తనకు ఎన్నోసార్లు అండగా నిలిచారన్నారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. తనను బెదిరించిన వారికి హెచ్చరికలు జారీ చేశారు.

**తెలంగాణ ప్రజలే అండగా నిలిచారు..** "ఈ మధ్యన కొందరు నన్ను హైదరాబాద్‌లో ఎలా అడుగు పెడతావు.. ఇక్కడ నీకేం పని అని అడుగుతున్నారు. మీరెవరయ్యా నన్ను బెదిరించడానికి.. బెదిరించే వాళ్ల అయ్య జాగీరా తెలంగాణ. మీ ఇష్టానికి మాట్లాడితే నేను భయపడాలా? నాపై దాడులు చేస్తామంటున్నారు కదా.. నాకు తెలంగాణలో బెదిరింపుల కన్నా ఆంధ్రాలోనే బెదిరింపులు ఎక్కువ. తెలంగాణ యువతకు అద్భుతమైన అవకాశాలు రావాలని కోరుకొనే వ్యక్తిని నేను. ఆంధ్రాలో నన్ను తిరగనివ్వం అంటే వారాహి అనుమతి ఇచ్చింది తెలంగాణ ప్రజలే. నాకు ఎన్నో ఏళ్లుగా తెలంగాణ ప్రజలు అండగా నిలిచారు. జనసేనను తెలంగాణ నడిబొడ్డున ఏర్పాటు చేశాం"

**నాకు అధికారంపై ప్రేమ లేదు..** "తెలంగాణలో పార్టీ బలోపేతం చేయాలని మా నేతలు చాలా సార్లు అడిగారు. ఆంధ్రాలోనే అధికారం కోరుకోని వాడిని. తెలంగాణలో అధికారం ఎందుకు కోరుతాను. నాకు అధికారంపై ప్రేమకాదు.. మార్పుపైనే ప్రేమ. తెలంగాణ ప్రజలకు ఆంధ్రాపై విద్వేషం లేదు. తెలంగాణ ప్రజలు ద్వేషం పెంచుకుంటే ఒక్క ఏపీ వ్యక్తి కూడా ఇక్కడ ఉండేవారు కాదు. తెలంగాణ నలుమూలల నుంచి తిరిగిన వ్యక్తిని.. ఇప్పుడు నన్ను విమర్శించేవాళ్లు ఆదిలాబాద్ అడవుల్లో తిరగలేదు.. నేను తిరిగాను"

**బెదిరింపులకు లొంగే వాడిని కాదు..** "నేను తెలంగాణకు వ్యతిరేకిని కాదు.. విభజించిన తీరుకు మాత్రమే వ్యతిరేకిని. సామాజిక తెలంగాణ రావాలని చెప్పి మరీ వచ్చాను. పార్లమెంటు తలుపులు మూసి విభజించిన తీరు తప్పని చెప్పా. తెలంగాణ వ్యతిరేకం అని వైఎస్ చెప్పినా, ఆయనకు ఊడిగం చేశారు. బెదిరింపులకు లొంగిపోయేవాడిని కాదు.. నేను ఇప్పటివరకు ఒక్క తెలంగాణ నాయకుడిని కూడా ఒక్క మాట అనలేదు. నాకు రెచ్చగొట్టడం ఇష్టంలేదు.. ▶మిగతా 2లో

# 2027 గోదావరి పుష్కరాలు చరిత్రలో నిలిచిపోవాలి

- 2027 గోదావరి పుష్కరాలను అట్టహాసంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు ఆదేశం
- పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడి
- ధవళేశ్వరం నుంచి పోలవరం వరకు అఖండ గోదావరి కారిడార్ అభివృద్ధికి సూచన
- ఆరు జిల్లాల్లో 525 ఘాట్లు, 10 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా
- జూన్ 24 కల్లా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 02)

2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక వైభవాన్ని చాటేలా అత్యంత ఘనంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో మంత్రుల కమిటీ, ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తామని, ఇది యాత్రికులకు అదనపు ఆకర్షణగా నిలుస్తుందని ▶మిగతా 2లో

# ఇజ్రాయెల్-హిజ్బుల్లా మధ్య కాల్పుల విరమణ.. శాశ్వతంగా నిలవాలన్న ట్రంప్

- ఇజ్రాయెల్-హిజ్బుల్లా మధ్య కాల్పుల విరమణకు ఒప్పందం
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక మధ్యవర్తిత్వం
- బీరుట్ వైపు సైన్యాన్ని పంపబోమని ఇజ్రాయెల్ హామీ
- దాడులు ఆపేస్తామని హిజ్బుల్లా అంగీకారం
- ఒప్పందం శాశ్వతంగా నిలవాలని ఆకాంక్షించిన ట్రంప్




(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూన్ 02)

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు చల్లార్చే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇజ్రాయెల్, లెబనాన్‌కు చెందిన హిజ్బుల్లా మిలిటెంట్ గ్రూప్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం ప్రకటించారు. ఈ ఒప్పందం "శాశ్వతంగా" నిలవాలని తాను బలంగా కోరుకుంటున్నట్లు ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ఫోన్‌లో మాట్లాడిన తర్వాత, హిజ్బుల్లా ప్రతినిధులతో జరిపిన పరోక్ష చర్చల అనంతరం ట్రంప్ ఈ ప్రకటన చేశారు. ఈ ఒప్పందం ప్రకారం, ఇరుపక్షాలు దాడులను పూర్తిగా నిలిపివేస్తాయి. ఇజ్రాయెల్ తన సైన్యాన్ని బీరుట్ వైపు ముందుకు పంపబోదని హామీ ఇచ్చింది. ఈ మేరకు తన ట్రూత్ సోషల్ ఖాతాలో ▶మిగతా 2లో

# 'సైకిల్' పవర్ చాటేందుకు.. సైకిల్‌పైనే వెళ్లండి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 02)

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెదేపా ఎమ్మెల్యేలకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. జనసేన, భాజపాతో కలిసి సమన్వయం చేసుకొని 'సర్'ని పర్యవేక్షించాలన్నారు. తెదేపా ప్రధాన పార్టీగా ఉన్నందున పూర్తి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. 'సర్'పై తెదేపా ఎమ్మెల్యేలకు చంద్రబాబు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ తరగతులకు హాజరుకాని నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "రాష్ట్రంలో 2002 తర్వాత ఓటర్ల జాబితా సవరణ జరుగుతోంది. మన ఓట్లు తీసేసి.. వాళ్ల ఓట్లు పెట్టేలా కుట్రలకు గొడ్డలి పార్టీ వెనుకాడదు. 'సర్' సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. మాకేం సంబంధం లేదన్నట్లుగా ఎంపీలు ▶మిగతా 2లో

# పవన్ కల్యాణ్‌పై మహేశ్‌కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 02)

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ ఆంధ్ర మూలాలు ఉన్న నాయకుడని, నటుడిగా ఆయన్ను అభిమానించినప్పటికీ రాజకీయంగా వ్యతిరేకిస్తానన్నారు. "పవన్ కల్యాణ్ ఏపీకి ఉపముఖ్యమంత్రిగా ఉన్నారు. ఎవరో వెనుక ఉండి ఆయన్ను నడిపిస్తున్నారు. నటుడిగా పవన్‌ను అందరం అభిమానిస్తాం. కానీ రాజకీయంగా విభేదిస్తాం" అని తెలిపారు.

# రాష్ట్రాలు వేరైనా తెలుగు జాతి ఒక్కటే: చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 02)

రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పడి నేటికి 12 ఏళ్లు పూర్తయిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రెండు రాష్ట్రాలుగా ఏర్పడినా తెలుగు జాతి అంతా ఎప్పటికీ ఒక్కటేనని అన్నారు. అటు తెలంగాణ, ఇటు ఆంధ్రప్రదేశ్ రెండూ అభివృద్ధిలో పోటీ



పడి దూసుకుపోవాలని ఆకాంక్షించారు. ఎంతో చరిత్ర, సాంస్కృతిక నేపథ్యం ఉన్న తెలుగు గడ్డ భవిష్యత్‌లో మరెన్నో విజయాలు సాధించాలని అన్నారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్, ఏపీ రాజధాని అమరావతి ప్రపంచంలోనే ▶ 2లో

# ప్రపంచపటంలో 'ఏపీ' నిలిచింది

- సమర్థ నాయకత్వం, వేగం ఇందుకు కారణం
- డేటా సెంటర్లపై యువతలో భయాన్ని పోగొట్టాలి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 02)

ముంబయిలో బ్యాంక్ ఆఫ్ అమెరికా సదస్సులో మంత్రి లోకేశ్

ముంబయిలో నిర్వహించిన ఇండియా కాన్ఫరెన్స్-2026లో మాట్లాడుతున్న మంత్రి లోకేశ్‌సమర్థ నాయకత్వం.. నిర్ణయాలు తీసుకోవడంలో వేగం ఏపీని ప్రపంచ పటంలో నిలిపాయని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. 'అభివృద్ధికి కొత్త సరిహద్దులు' పేరుతో బ్యాంక్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో ముంబయిలో నిర్వహించిన ఇండియా కాన్ఫరెన్స్-2026లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'భారతదేశాన్ని భవిష్యత్‌కు సిద్ధం చేయడం.. ఆంధ్రప్రదేశ్ అనుభవం' అనే థీమ్‌పై నిర్వహించిన ఫైర్ సైడ్ చాట్‌లో పలు ప్రశ్నలకు మంత్రి సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమానికి సమన్వయకర్తగా కంట్రీ ఎగ్జిక్యూటివ్, ఇండియా సీఈవో విక్రమ్ సాహు వ్యవహరించారు. మంత్రి మాట్లాడుతూ.. 'కొత్త రాష్ట్రమైన ఏపీ ప్రగతికి మూడు కారణాలు ఉన్నాయి. కొత్త నగరాలు నిర్మించడం.. ఎకో సిస్టమ్‌ల సృష్టిలో చంద్రబాబుకు ఉన్న అనుభవం మొదటి కారణం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ రెండోది. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ తీసుకొచ్చాం. ఆర్సెలార్ మిత్తల్ ప్రాజెక్టును 17 నెలల్లో ప్రారంభించగలిగాం. ▶మిగతా 2లో

# త్వరలో యోగా ప్రచార పరిషత్




(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 02)

రాష్ట్రంలో యోగాను ఒక రోజు వేడుకగా కాకుండా ప్రతి ఇంట్లో నిత్య సాధనంగా మార్చేందుకు త్వరలో 'ఏపీ యోగా ప్రచార పరిషత్'ను ప్రారంభిస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనకు సీఎం ఆమోదం లభించిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో మూడు ప్రాంతీయ ▶మిగతా 2లో

# ప్రపంచ వాణిజ్యానికి మరో గండం.. కీలక జలసంధిపై ఇరాన్ కన్ను




**లెబనాన్ ఘర్షణల నేపథ్యంలో బాబ్ అల్-మందెబ్ జలసంధిపై ఇరాన్ హెచ్చరిక**

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూన్ 02)

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి తీవ్రస్థాయికి చేరాయి. లెబనాన్‌లో ఇజ్రాయెల్ సైనిక చర్యలకు ప్రతిగా కీలకమైన బాబ్ అల్-మందెబ్ జలసంధిని అడ్డుకుంటామని ఇరాన్ హెచ్చరించింది. హర్మూజ్ జలసంధిపై ఇప్పటికే ఉన్న ఆంక్షలతో సతమతమవుతున్న ప్రపంచ నౌకా వాణిజ్యానికి ఈ తాజా పరిణామం కొత్త ఆందోళనలు రేకెత్తిస్తోంది. జూన్ 1న ఇరాన్ ఈ హెచ్చరికలు జారీ చేసింది. అమెరికాతో పరోక్షంగా జరుపుతున్న చర్చలను నిలిపివేస్తున్నట్లు, బాబ్ అల్-మందెబ్ సహా పలు మార్గాల్లో ప్రతిఘటనను పూర్తిస్థాయిలో క్రియాశీలం చేయడంపై ఆలోచిస్తున్నట్లు ▶మిగతా 2లో

**మొదటి పేజీ తరువాయి**

## మీ ఇష్టానికి మాట్లాడితే
# నేను భయపడాలా?

ఎన్నోసార్లు తగ్గి ఉన్నా. గద్దర్ బతికున్న రోజుల్లో మీరంతా ఎక్కడ ఉన్నారు? గద్దర్ వచ్చి తనకు బండి కొనివ్వాలంటే రెండు రోజుల్లో కొనిచ్చాను. గద్దర్ బతికి ఉన్న రోజుల్లో ఆయనకు మీరు ఏం చేశారు?ఒక విశ్లేషకుడి వ్యాఖ్యల వల్ల గొడవ మొదలైంది. ఆ విశ్లేషకుడిపై కేసులు పెట్టిన విషయం నాకు మొదట్లో తెలియదు. నాకు తెలిశాక కేసులు వద్దు వదిలేయమని చెప్పా. ఆ తర్వాత ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్‌లు పెట్టి నన్ను తిట్టారు. తెలంగాణలో ప్రతి సమస్యకు ఆంధ్రావారే కారణమా"

**ఇకపై జనసేన పోటీ చేస్తుంది..**

"ప్రత్యేక తెలంగాణ కోరుకున్న మర్రి చెన్నారెడ్డి వల్లే సినీ ఇండస్ట్రీ చెన్నై నుంచి హైదరాబాద్ వచ్చింది. తెలుగు ప్రజలు 50 ఏళ్లు కలిసి ఉన్న రాజధాని.. హైదరాబాద్. తెలంగాణకు అన్యాయం చేసిన పాలకులను ఉరితీసినా ఫర్వాలేదు. పాలకులు వేరు.. ప్రజలు వేరు.. పాలకులను తిట్టండి.. ప్రజలను కాదు. దేశంలో ఎన్నో ప్రాంతాల్లో తెలుగువారు ఉన్నారు. అక్కడకి ప్రజలు మన తెలుగు ప్రజల్ని పంపిస్తే మన పరిస్థితి ఏమిటి? నేను చెరువును ఆక్రమించుకున్నాననే ఆరోపణలు వచ్చాయి. సీఎం రేవంత్‌రెడ్డిగారికి చెబుతున్నా. ఒకవేళ నేను కబ్జా చేశానని నిరూపణ అయితే, స్వాధీనం చేసుకోండి. తెలంగాణలో నేనే తిరుగుతా. ఇన్నాళ్లూ భరించాం. ఇకపై జనసేన పోటీ చేస్తుంది. ఏం చేస్తారో చేసుకోండి." అని పవన్‌కల్యాణ్ అన్నారు.

## ప్రపంచ వాణిజ్యానికి మరో గండం.. కీలక జలసంధిపై ఇరాన్ కన్ను

ఇరాన్ ప్రభుత్వ అనుబంధ మీడియా పేర్కొంది. దక్షిణ లెబనాన్‌లో పౌరులు, పారామెడిక్స్ మృతికి కారణమైన ఇజ్రాయెల్ దాడుల తర్వాత ఇరాన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.ఎర్ర సముద్రానికి దక్షిణ ప్రవేశ ద్వారంగా, యెమెన్, హార్న్ ఆఫ్ ఆఫ్రికా మధ్య బాబ్ అల్-మందెబ్ జలసంధి ఉంది. దీనిని 'గేట్ ఆఫ్ టియర్స్' అని కూడా పిలుస్తారు. ప్రపంచ సముద్ర వాణిజ్యంలో దాదాపు 12-15 శాతం ఈ మార్గం గుండానే సాగుతుంది. ముఖ్యంగా సూయజ్ కాలువకు వెళ్లే నౌకలకు ఇది అత్యంత కీలకం. ఈ జలసంధిపై ఇరాన్‌కు ప్రత్యక్ష నియంత్రణ లేనప్పటికీ, యెమెన్‌లోని హౌతీల ద్వారా గణనీయమైన ప్రభావాన్ని కలిగి ఉంది.లెబనాన్, గాజాలలో ఇజ్రాయెల్ చర్యలు కొనసాగితే, తమ 'యాక్సిస్ ఆఫ్ రెసిస్టెన్స్' హర్మూజ్ తరహాలోనే బాబ్ అల్-మందెబ్‌లో కూడా నౌకా రవాణాను అడ్డుకుంటామని ఐఆర్‌జీసీ ఖుద్స్ ఫోర్స్ కమాండర్ ఇస్మాయిల్ ఖానీ స్పష్టం చేశారు. ఈ హెచ్చరికల నేపథ్యంలో జూన్ 1న అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు 4 శాతానికి పైగా పెరిగాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 93 డాలర్లను దాటింది. మరోవైపు, రాబోయే వారంలోగా హర్మూజ్ వివాదాన్ని పరిష్కరించుకోవడానికి ఇరాన్‌తో కొత్త ఒప్పందం కుదురుతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇజ్రాయెల్-హిజ్బుల్లా మధ్య కాల్పుల విరమణ.. శాశ్వతంగా నిలవాలన్న ట్రంప్

ట్రంప్ వివరాలు పంచుకున్నారు. "ఇజ్రాయెల్ తమపై దాడి చేయదని, తాము కూడా ఇజ్రాయెల్‌పై దాడి చేయబోమని హిజ్బుల్లా ప్రతినిధులు అంగీకరించారు. ఇది ఎంతకాలం నిలుస్తుందో చూద్దాం.. శాశ్వతంగా ఉండాలని ఆశిస్తున్నా!" అని ఆయన పోస్ట్ చేశారు.

ఇటీవల కాలంలో ఇజ్రాయెల్ దళాలు దక్షిణ లెబనాన్‌లోకి చొచ్చుకెళ్లగా, హిజ్బుల్లా ఉత్తర ఇజ్రాయెల్‌పై రాకెట్ దాడులు చేసింది. గత ఒప్పందాలు పదేపదే ఉల్లంఘనకు గురవుతున్న నేపథ్యంలో తాజా ఒప్పందం కుదిరింది. అమెరికా ప్రతిపాదనకు హిజ్బుల్లా అంగీకారం తెలిపిందని లెబనాన్ అధికారులు ధ్రువీకరించారు. అయితే, నెతన్యాహు కార్యాలయం ఈ చర్చలను ధ్రువీకరిస్తూనే, తమ దేశ భద్రతకు ముప్పు వాటిల్లితే స్పందించే హక్కు తమకుందని స్పష్టం చేసింది. ఈ విషయంపై హిజ్బుల్లా నుంచి అధికారిక ప్రకటన వెలువడలేదు.

## త్వరలో యోగా ప్రచార పరిషత్

కార్యాలయాలు ఏర్పాటవుతాయన్నారు. సచివాలయంలో వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి సౌరభ్ గౌర్, కమిషనర్ వీరపాండియన్, యోగా, ప్రకృతి వైద్య ప్రభుత్వ సలహాదారు మంతెన సత్యనారాయణరాజుతో కలిసి మంత్రి విలేకరులతో మాట్లాడారు. "యోగాంధ్ర-2026' పేరుతో ఈ నెల 7 నుంచి 20 వరకు రెండు వారాల పాటు ప్రత్యేక యోగా కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నాం. యోగాపై రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ప్రజలకు పోటీలు ఏర్పాటు చేస్తున్నాం. వ్యక్తిగత విభాగంలో ఆసనాల ప్రదర్శన, ప్రాణాయామం, బృంద విభాగంలో సింక్రనైజ్డ్ గ్రూప్ యోగా, జ్ఞాన ఆధారితంగా యోగా, క్విజ్, వ్యాస రచన వంటి పోటీలు ఉంటాయి. 21న అమరావతిలో కృష్ణా నది వంతెనపై నిర్వహించే కార్యక్రమానికి సీఎం హాజరు కానున్నారు. అక్కడ 25వేల మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం. అదే రోజు జిల్లా, గ్రామ, వార్డు స్వర్ణ కార్యాలయాల స్థాయిలోనూ యోగా ఉత్సవాలు నిర్వహిస్తాం. రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు కోటిమంది పాల్గొంటారు. రెండు వారాల ఉత్సవాలతోపాటు ముగింపు కార్యక్రమానికి రూ.10 కోట్ల మంజూరు కోసం ఆర్థికశాఖకు ప్రతిపాదనలు పంపాం' అని మంత్రి సత్యకుమార్ వివరించారు.

**4 విభాగాల్లో 90 వీడియోలు**

'అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇంటింటికీ యోగాను అందించే క్రమంలో నాలుగు విభాగాల్లో 90 వీడియోలు రూపొందించాం. రోగ నివారణకు ప్రత్యేక ఆసనాలు, రోజువారీ సాధన, యోగ సందేహాలు, ఇతరత్రా ఆసనాల వీడియోలను డౌన్‌లోడ్ చేసుకోడానికి వాట్సప్ నంబరు 8142404888కి హాయ్ అని టైప్ చేయాలి. వెంటనే క్యూఆర్ కోడ్ వస్తుంది. దాన్ని స్కాన్ చేస్తే గూగుల్ డ్రైవ్ లింక్ ద్వారా వీడియోలు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. వీటిని ఈ నెల రోజులే కాకుండా తరువాత ఎప్పుడైనా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు' అని యోగా, ప్రకృతి వైద్య ప్రభుత్వ సలహాదారు మంతెన సత్యనారాయణరాజు తెలిపారు.

## ప్రపంచపటంలో 'ఏపీ' నిలిచింది

ఏపీలో ఉన్న డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ మూడోది' అని పేరొన్నారు. లోకేశ్ ప్రస్తావించిన ఇతర అంశాలు..ఏఐలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉండాలన్నది చంద్రబాబు లక్ష్యం. రాష్ట్ర వ్యాప్తంగా 6.5 గిగావాట్ల సామర్థ్యంతో మల్టీ గిగావాట్ డిజిటల్ హబ్ నిర్మించాలన్నది యోచన. మొదటి వరుసలో గూగుల్ ఉంది. 13 నెలల్లో ఏపీకి గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. డేటా సెంటర్ల ఏర్పాటుతో ఆర్థికాభివృద్ధితోపాటు ఉద్యోగాల కల్పన జరుగుతుంది. విశాఖలో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్లు ఉండటం వల్ల ఏఐ, ఐటీ ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందుతుంది. 'స్పీడ్.. సింప్లిఫికేషన్.. స్టెబిలిటీ' మా విజయానికి సూత్రాలు. గూగుల్ వంటి పెద్ద సంస్థలు ఎంత ముఖ్యమో.. ఎంఎస్ఎంఈలు కూడా అంతే ముఖ్యం. ప్రాజెక్టుకు భూమి సేకరించేటప్పుడే.. ఆ ప్రాజెక్టు వల్ల వచ్చే ప్రయోజనాలు, అక్కడ ఏర్పడే ఎకోసిస్టమ్, భూ యజమానుల కుటుంబాలకు కల్పించే ఉద్యోగ అవకాశాలను వివరించాలి. డేటా సెంటర్లపై భిన్నమైన అభిప్రాయాలు ఉన్నాయి. అమెరికా మనకు నమూనా కాదు. మన దేశంలో విద్యుత్ సరఫరాకు ఒకే గ్రిడ్ ఉంది. ఏటా గోదావరి నుంచి సుమారు 3 వేల టీఎంసీల నీరు వృథాగా పోతోంది. మేం ప్రతిపాదిస్తున్న 6.5 గిగావాట్ల డేటా సెంటర్లకు ఏటా ఒక టీఎంసీ నీరు మాత్రమే అవసరం. యువతలో డేటా సెంటర్ల పట్ల నెలకొన్న భయాలు తొలగించడం ముఖ్యం. కేంద్ర ప్రభుత్వం అద్భుతమైన విధానాలు రూపొందిస్తోంది. రాష్ట్రాలు వాటిని సొంతం చేసుకుని అమలు చేయాలి. ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్ తయారు చేసే ఏఎంసీఏ ప్రాజెక్టుకు అవసరమైన 600 ఎకరాలను 36 రోజుల్లోనే పుట్టపర్తిలో సేకరించి కేంద్రానికి ఉచితంగా ఇచ్చాం. వేగంగా పనిచేసే రాష్ట్రాలకు కేంద్రం మద్దతు ఉంటుంది. ఏఐ, రోబోటిక్స్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్‌లో అవకాశాలు ఉన్నాయి.

రాష్ట్రాన్ని క్లస్టర్లుగా విభజించి.. అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాం. ఒక వస్తువు తయారీకి అవసరమైన ఎకోసిస్టమ్ సృష్టికి ప్రాధాన్యత ఇస్తున్నాం. ఏపీలో అతిపెద్ద తీరప్రాంతం ఉంది. పోర్టులను అభివృద్ధి చేసి బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంట నగరాలకు సేవలు అందించే ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తాం. మేం కేవలం ఒకే నగరాన్ని కాకుండా.. మూడు ఎకనమిక్ రీజియన్లను అభివృద్ధి చేస్తున్నాం. చంద్రబాబు గతంలో సైబరాబాద్‌ను నిర్మించారు. ఇప్పుడు అమరావతిని నిర్మిస్తున్నారు. 2028 నాటికి కోర్ క్యాపిటల్ సిద్ధం అవుతుంది.

## రాష్ట్రాలు వేరైనా తెలుగు జాతి ఒక్కటే: చంద్రబాబు

అత్యుత్తమ నగరాలుగా వెలగాలని ఆకాంక్షించారు. "ప్రతి తెలుగు కుటుంబానికి అభివృద్ధి ఫలాలు దక్కాలి. అత్యుత్తమ జీవన ప్రమాణాలు పొందాలి. వికసిత్ భారత్- 2047 లక్ష్యంలో మన రెండు రాష్ట్రాలు కలిసి పని చేసి, కీలక భూమిక పోషించి తెలుగు వైభవాన్ని, ప్రాభవాన్ని చాటాలి" అంటూ 'ఎక్స్'లో పోస్టు చేశారు.

## 'సైకిల్' పవర్ చాటేందుకు.. సైకిల్‌పైనే వెళ్లండి

ఉంటే సరికాదు. జులై 14 లోపు ఓట్లు ఉండేలా చూసుకోకపోతే ఇబ్బందులు ఎదురవుతాయి. పార్టీ ఉంటేనే ప్రభుత్వం వస్తుందనే బాధ్యతతో ప్రతి ఒక్కరూ పని చేయాలి. పవర్ ఆఫ్ సైకిల్ చాటేందుకు నెలలో కొన్ని రోజులు సైకిల్‌పై వెళ్తా.సైకిల్ పవర్ చూపించేందుకు ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ సైకిల్ వాడండి. దీని వల్ల ఖర్చు సున్నా.. ఆరోగ్యానికి ఆరోగ్యం. ఎలక్ట్రిక్ సైకిల్‌పై వీలైనన్ని ఎక్కువ ఇళ్లకు తిరుగుదాం. ఈ నెల 4న ఎన్డీయే సమావేశం తర్వాత భవిష్యత్ కార్యాచరణ చేపడతాం. 2024లో కూటమికి వచ్చిన ఓట్ల కంటే వచ్చే ఎన్నికల్లో పెరగాలి. ప్రతి బుధవారం పార్టీ క్యాలెండర్ తప్పనిసరిగా అమలు కావాలి" అని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# 2027 గోదావరి పుష్కరాలు చరిత్రలో నిలిచిపోవాలి

చంద్రబాబు పునరుద్ఘాటించారు. ధవళేశ్వరం నుంచి పోలవరం ప్రాజెక్టు వరకు ఉన్న ప్రాంతాన్ని 'అఖండ గోదావరి కారిడార్'గా అభివృద్ధి చేయాలని సూచించారు. పుష్కరాల కోసం అభివృద్ధి చేసే అన్ని మౌలిక సదుపాయాలు గోదావరి బేసిన్ ప్రాంతానికి శాశ్వత ఆస్తులుగా మారాలని ఆకాంక్షించారు. ఈ పుష్కరాలతో రాజమహేంద్రవరం ఒక ప్రధాన మహానగరంగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

పోలవరం, ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో మొత్తం 525 ఘాట్లను సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పుష్కరాలకు దాదాపు 9.95 కోట్ల మంది భక్తులు పవిత్ర స్నానాలు ఆచరిస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. యాత్రికుల సౌకర్యార్థం రహదారి, రైల్వే ట్రాఫిక్ నిర్వహణపై దృష్టి పెట్టాలని, పుష్కర ఘాట్లకు క్రమపద్ధతిలో నంబర్లు కేటాయించాలని ఆదేశించారు.

ప్రత్యేక రైళ్లు, కేంద్రం నుంచి ఆర్థిక సహాయం కోరుతూ కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాయాలని అధికారులకు సూచించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన క్షేత్రస్థాయి పర్యటన సిఫార్సులను కూడా ప్రణాళికలో చేర్చాలని తెలిపారు. జూన్ 24 నాటికి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని, ఆ తర్వాత పుష్కరాలకు అధికారికంగా కౌంట్‌డౌన్ ప్రారంభిస్తామని సీఎం వెల్లడించారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా 'సూర్య శ్రీ'
### స్వయం ఉపాధితో కొత్త జీవితాన్ని ప్రసాదించిన దాతలు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 2)**

ప్రకాశం జిల్లా, జంగంగుంట్లకు చెందిన శ్రీరామ్ క్రిస్టఫర్ అనే వ్యక్తి శారీరక వైకల్యంతో పాటు, తీవ్ర అనారోగ్య సమస్యలతో కుటుంబ భారాన్ని మోయలేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. కుటుంబ సభ్యులందరూ కూడా అనారోగ్యంతో సతమతమవుతూ, కనీస అవసరాలకు కూడా ఇబ్బంది పడుతున్న తరుణంలో, సామాజిక బాధ్యత కలిగిన 'సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్' వారి కష్టాన్ని గుర్తించింది. ట్రస్ట్ సెక్రటరీ సర్దార్ భాషా గారు ప్రత్యేక చొరవ తీసుకుని, ప్రవాస భారతీయుల ఆర్థిక సహకారంతో ఆ కుటుంబం గౌరవప్రదంగా జీవనోపాధి పొందేందుకు మార్గం సుగమం చేశారు. సుమారు రూ.70,000 విలువైన ఫ్రిజ్, కూల్ డ్రింక్స్, బిస్కెట్లు, నిత్యవసర వస్తువులను అందజేసి, ఆ కుటుంబానికి ఒక చిన్నపాటి వ్యాపారాన్ని ఏర్పాటు చేశారు. సహాయం పొందిన వారు మాట్లాడుతూ"మంచానికే పరిమితమైన నాకు, మా కుటుంబానికి ఈ రోజు మీరు ఇచ్చిన ఈ సామాగ్రి కేవలం వస్తువులు మాత్రమే కాదు, మాకు ప్రాణదానం చేసినట్లు లెక్క. ఆర్థికంగా చితికిపోయిన మా బ్రతుకులకు మీరు కొత్త వెలుగులు నింపారు. కష్టాల్లో ఉన్నప్పుడు మమ్మల్ని ఆదుకున్న సర్దార్ భాషా, మాకు ఆర్థిక సహాయం అందించిన ప్రవాస భారతీయులకు మేమెప్పటికీ కృతజ్ఞులమై ఉంటామని బాధితులు కన్నీటి పర్యంతమవుతూ తెలిపారు. ఈ సందర్భంగా సర్దార్ భాషా మాట్లాడుతూ నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకోవడంలోనే మానవత్వానికి పరిపూర్ణత ఉంటుంది. శ్రీరామ్ క్రిస్టఫర్, ఇప్పుడు ఈ వస్తువులతో చిన్నపాటి వ్యాపారాన్ని మొదలుపెట్టి, ఆర్థికంగా నిలదొక్కుకుని గౌరవంగా జీవించాలని కోరుకుంటున్నాం. మీరు కష్టపడి పైకి వస్తుంటే, దాతలుగా మాకు, ఈ సహాయం అందించిన ప్రవాస భారతీయులకు ఎంతో సంతోషంగా ఉంటుంది. నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడమే మా ట్రస్ట్ లక్ష్యం అని పేర్కొన్నారు.

## కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో కేక్ కటింగ్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 2)**

ఒంగోలు నగరంలోని ప్రముఖ షుగర్ వైద్య నిపుణులు డాక్టర్ ఎం కృష్ణారావు పుట్టినరోజు సందర్భంగా కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు తెలుగుదేశం పార్టీ నాయకులు బెజవాడ మురళీకృష్ణ, జమ్మల హరికృష్ణ యాదవ్, కోటపురి చిరంజీవి, కుర్ర అయ్యప్ప యాదవ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# ఉమ్మడి ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ పురోహిత పరిషత్ ఆధ్వర్యంలో మార్కాపురంలో రెండవ ఆత్మీయ సమావేశం




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 2)**

ఉమ్మడి ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ పురోహిత పరిషత్ ఆధ్వర్యంలో మార్కాపురంలో రెండవ ఆత్మీయ సమావేశం, వాస్తు శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన వారు మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు యువ నాయకులు కందుల విగ్నేష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విగ్నేష్‌రెడ్డికి వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా విగ్నేష్‌రెడ్డి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ పురోహిత పరిషత్ కార్యాలయానికి స్థలాన్ని, ఏదేని ఎండోమెంట్ ద్వారా దేవాలయాలలో అర్చకత్వం చేస్తున్నటువంటి వారికి ధూప దీప నైవేద్యాలు కొరకు మృతుని అందించేదానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఏఎంసి ఛైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, బ్రహ్మశ్రీ ఇడమకంటి జనార్ధన శివాచార్య, బ్రహ్మశ్రీ గోనుగుంట నాగేశ్వర శర్మ, బ్రహ్మశ్రీ గోనుగుంట మోహన కృష్ణశాస్త్రి, ఉమ్మడి ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ పురోహిత పరిషత్ అధ్యక్షులు బ్రహ్మశ్రీ పోతులూరి శివబ్రహ్మాచార్యులు, ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ కడియంపాటి గౌరీశంకర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు బ్రహ్మశ్రీ వేల్పూరి రామారావు, మార్కాపురం నియోజకవర్గ ఉపాధ్యక్షులు బ్రహ్మశ్రీ ముత్తులూరి భార్గవ్ శర్మ, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

03.06.26 బుధవారం


## రెవెన్యూ సమస్యల రహిత జిల్లా ఆవిష్కరణే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు


(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 2)



వచ్చే ఏడాది మార్చి నాటికి రెవెన్యూ సమస్యల రహిత ప్రకాశం జిల్లా ఆవిష్కరణే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. మంగళవారం ప్రకాశం భవనంలో ఒంగోలు డివిజన్ స్థాయి రెవెన్యూ సదస్సు జరిగింది. జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారితో కలిసి జిల్లాలోని రెవెన్యూ సమస్యల పరిష్కార పురోగతిపై ఆయన సమీక్షించారు. ఈ సమస్యలను సకాలంలో సహేతుకంగా పరిష్కరించి ప్రభుత్వం పట్ల ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెరిగేలా క్షేత్రస్థాయిలో పనిచేయాలని రెవిన్యూ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. గ్రామస్థాయిలో రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం వస్తున్న ప్రజల పట్ల వీఆర్వోల ప్రవర్తన దురుసుగా ఉంటే సహించబోనని ఆయన హెచ్చరించారు. సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రజలతో వ్యవహరించే విధానం కూడా మర్యాదపూర్వకంగా ఉండాలన్నారు. భూ ఆక్రమణలపై ఉదాసీనంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ స్పష్టం చేశారు. రెవెన్యూకి సంబంధించిన ' మీకోసం ' అర్జీల పట్ల వీఆర్వోలు వ్యవహరిస్తున్న తీరును తహసిల్దార్లు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని ఆయన చెప్పారు. మ్యుటేషన్లు, కుల, మరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను జాప్యం

4





## టెక్నాలజీని అందిపుచ్చుకొని నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి


### జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, జూన్ 2)

డిఆర్‌డిఏ, వెలుగు సిబ్బంది టెక్నాలజీని అందిపుచ్చుకొని నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అన్నారు. కొనకనమిట్ల మండల కేంద్రంలో మంగళవారం డీఆర్‌డీఏ, వెలుగు సిబ్బందికి నూతన ల్యాప్ ట్యాప్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొదటిసారి మార్కాపురం జిల్లాలోనే వెలుగు సిబ్బందికి ల్యాప్ ట్యాప్‌లను అందజేయడం జరుగుతుందన్నారు. వీటివల్ల ప్రాజెక్టులో అమలయ్యే ప్రతి కార్యక్రమాన్ని ఆన్లైన్ ద్వారా ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకోవచ్చన్నారు. రుణ వార్షిక జీవనాపాదుల సర్వేను రెండు రోజుల్లో పూర్తి చేయాలని  ఆదేశించారు. కొత్త జిల్లాకు అనుగుణంగా ప్రాజెక్టు కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించి జిల్లాను ముందు వరుసలో నిలపాలని సూచించారు. అనంతరం వారికి రివ్యూ సమావేశం ఏర్పాటు చేసి పలు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో మొత్తం 23 మంది ఏపీఎంలకు, ఇద్దరు డీపీఎంలకు కలెక్టర్ నూతన ల్యాప్‌ట్యాప్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ బి శివ నారాయణ, ఏపీడి నీలకంఠారెడ్డి, డిపిఎం దానం, స్త్రీనిధి ఏజీఎం చిన్న మల్లయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

## మద్దిపాడు ప్రభుత్వ హాస్పటల్ మరమ్మతులకు రూ.50 వేలు ఆర్థిక సాయం అందించిన పియస్ఆర్







## ప్రజా సేవలోనే సంతృప్తి

### టిడిపి సీనియర్ యువ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పియస్ఆర్)

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 2)

ఎంత ఎదిగినా ఒదిగి ఉండటమే తనకు ఇష్టం. ప్రజా సేవలోనే సంతృప్తి దొరుకుతుందని టిడిపి యువ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పియస్ఆర్) తెలిపారు. మండల కేంద్రమైన మద్దిపాడులోని ప్రాథమిక వైద్యశాలల్లో మంగళవారం వైద్య సిబ్బంది పీఎస్ఆర్‌ను ఘనంగా సన్మానించారు.

4



## కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు వెన్నుపోటు

### వైసీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 2)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వర్గాల ప్రజలను వెన్నుపోటు పొడిచారని వైసీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆరోపించారు. ఒంగోలు పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో వెన్నుపోటుకు రెండేళ్లు పూర్తి పోస్టర్‌ను పార్టీ నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బూచేపల్లి మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందారని విమర్శించారు. ఆడపిల్లకు ఇస్తామని చెప్పిన ఆడబిడ్డ నిధితో పాటు నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ - సూపర్ హిట్ అంటూ ప్రచారం చేసుకుంటున్న చంద్రబాబు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని మండిపడ్డారు. ఉచిత బస్సు రాష్ట్రం అంతా అమలు చేస్తామని చెప్పిన చంద్రబాబు కొన్ని బస్సులకు మాత్రమే పథకాన్ని పరిమితం చేసి ఇప్పుడు ఆర్టీసీని ప్రవేటీకరణ చేస్తున్నారని అన్నారు. ఆరోగ్యశ్రీ ని అట్టకెక్కించిన ప్రభుత్వం రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఎందుకు ఇవ్వడం లేదని అన్నారు. చంద్రబాబు మోసాలను ఎండగతు వెన్నుపోటుకు రెండేళ్లు అనే పేరుతో 4వ తేదీ నుంచి 12వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలియజేశారు. పార్టీ నాయకులు, (తరువాయి 4లో...)

## చిన్నారుల అభివృద్ధికి ఏఐ టెక్నాలజీ మరింత తోడ్పాటు

### జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జూన్ 2)

ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన ఏఐ టెక్నాలజీతో చిన్నారుల అభివృద్ధికి మరింత తోడ్పాటు అందుతుందని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అన్నారు. మంగళవారం పట్టణంలోని నెహ్రూ బజార్‌లో ఉన్న సాయి కళ్యాణ మండపంలో ఏఐ ఎనెబుల్డ్ స్క్రీనింగ్ ఫర్ 0-6 సంవత్సరాల చిన్నారుల జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు ఐదు ప్రధాన అంశాలను స్క్రీనింగ్ చేస్తారని తెలిపారు. స్థూల చలనం, సూక్ష్మ, భాష, జ్ఞాన శక్తి, సామాజిక భావోద్వేగ అంశాలు ఏ దశలో ఉన్నాయో దీని ద్వారా తెలుస్తుందన్నారు. పిల్లలు సాధారణంగా వచ్చే 4డి జబ్బులు అనగా అవయవ లోపాలు, విటమిన్ లోపాలు, జబ్బులు, ఎదుగుదల లోపాలు వీటన్నింటిని స్క్రీనింగ్ చేసి అనుమానిత లక్షణాలు ఉన్న వారిని డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ కు పంపిస్తారన్నారు. (తరువాయి 4లో...)



# ప్రజా సేవలోనే సంతృప్తి



ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధిలో పిఎస్ఆర్ పాత్ర కీలకంగా ఉందన్నారు. గతంలో చిన్న పాటి వర్షం పడిన ప్రాథమిక కేంద్రం ఆవరణలో నీళ్లు నిలిచేయని సమస్యను ఆయన దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే స్పందించి 120 టిప్పర్ల మట్టిని తోలించి చదును చేశారని తెలిపారు. ఎంత పెద్ద వర్షం పడినా చుక్క నీరు కూడా మన వైద్యశాల ఆవరణంలో నిలబడడం లేదని అందుకు ప్రధాన కారణం పిఎస్ఆర్ చేసిన ఆర్థిక తోడ్పాటుకారణమన్నారు. అదే విధంగా ఏ చిన్నపాటి సమస్య ఉన్న ఆయన దగ్గరికి వెళితే వెంటనే స్పందించి ఆ సమస్యను పరిష్కరించే వారని తెలిపారు. టిడిపి యువ నాయకులు పిఎస్ఆర్ మాట్లాడుతూ తాను రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తినేనని, కష్ట సుఖాలు తెలుసని చెప్పారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండటమే తనకు ఇష్టం అన్నారు. ఇటీవల వైద్యశాలకు వచ్చినప్పుడు బాత్రూంకు సంబంధించిన తలుపులు బాగాలేక సిబ్బంది ఇబ్బందులు



పడుతున్న విషయం తన దృష్టికి తీసుకురావడంతో వెంటనే వాటికి కావాల్సిన సామాగ్రిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం వైద్యశాలకు సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్న దాత పిఎస్ఆర్ ను వైద్యులు, వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జగదీష్ బాబు, డిపిఎమ్ఓలు వరప్రసాద్, వెంకటేశ్వరరావు, సిహెచ్ఓ రజిత, సూపర్వైజర్ బాలకోటయ్య, ఏఎన్ఎమ్‌లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు వెన్నుపోటు



కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. సమావేశంలోజడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఒంగోలు సమన్వయకర్త రవిబాబు, కార్యదర్శులు రమణరెడ్డి, వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, దుంప చెంచురెడ్డి, వెన్నపూస శ్రీనివాసరెడ్డి, చిన్న, భూమిరెడ్డి రవణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల అభివృద్ధికి ఏఐ టెక్నాలజీ మరింత తోడ్పాటు

చిన్నారుల్లో మొబైల్, ల్యాప్ ట్యాప్ ల వాడకం తగ్గించడం పై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలన్నారు. అంతే గాక దీని ద్వారా ఆటిజం, అతి చురుకుదనం పిల్లలను గుర్తించడం జరుగుతుందన్నారు. చిన్నారులకు ఆటపాటలతో పాటు వ్యక్తిత్వాన్ని, మంచి అలవాట్లను పెంపొందించాలని సూచించారు. ఐసిడిఎస్ శాఖ ఐవిఆర్ఎస్ సర్వేలో వెనుకబడి ఉందన్నారు. ప్రజల సంతృప్తి మేరకు పని చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ బాల స్వస్తి కార్యక్రమం ప్రోగ్రాం అధికారి డి చంద్రశేఖర్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి ఎ సుజన్, జిల్లా టిబి అధికారి కే రాహుల్, డీపీఎంవో జగదీశ్, ఐసిడిఎస్ ఇంచార్జి పీడీ పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.



## టెక్నాలజీని అందిపుచ్చుకొని నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి



## రెవెన్యూ సమస్యల రహిత జిల్లా ఆవిష్కరణే లక్ష్యం

లేకుండా మంజూరు చేయాలన్నారు. రీసర్వే, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో వచ్చే నెలకు గణనీయమైన పురోగతి ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆర్డీవో స్థాయిలో నెలకు రెండుసార్లు, తహసిల్దార్ స్థాయిలో వారానికి ఒకసారి ఈ విధమైన రెవిన్యూ సదస్సును నిర్వహించి క్షేత్రస్థాయి సమస్యల పరిష్కార పురోగతిపై సమీక్షించాలని ఆదేశించారు. నిరంతర పర్యవేక్షణ ద్వారా రెవిన్యూ సమస్యలను సత్వరం పరిష్కరించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే తనతో పాటు కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని ఆమె చెప్పారు. నిషేధిత 22(ఏ) భూములు, జీరో ఖాతాలు, ఇతర రెవెన్యూ అంశాల పైనా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సమీక్షించి మార్గ నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డిఆర్ఓ మాధురి, ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## వేటపాలెం పోలీస్ స్టేషన్‌కు వాటర్ కూలింగ్ రిఫ్రిజిరేటర్ బహూకరణ



(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, జూన్ 2)

ప్రజల సౌకర్యార్థం వేటపాలెం పోలీస్ స్టేషన్‌కు వాటర్ కూలింగ్ రిఫ్రిజిరేటర్‌ను బహుకరించారు. ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశాల మేరకు, వేసవి కాలంలో వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు చల్లటి తాగునీరు అందించాలనే ఉద్దేశంతో బాపట్ల జిల్లా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షుడు, చీరాల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు దోగిపర్తి బాలకృష్ణ ఈ రిఫ్రిజిరేటర్‌ను అందజేశారు. రిఫ్రిజిరేటర్‌ను వేటపాలెం పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి జనార్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే విధంగా సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి రిఫ్రిజిరేటర్‌ను అందించిన దోగిపర్తి బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాసిక వీరభద్రయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు జాగబత్తుని పోతురాజు, వైశ్య ఫెడరేషన్ సభ్యులు కొత్త శ్రీనివాసరావు, చుండూరు సురేష్, మాజేటి వెంకట సుబ్బారావు, గట్టా రమేష్, చుండూరు నాగాంజనేయులు, శేఖర్, గ్రామ ప్రజలు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## 25 ఏళ్ల స్నేహ బంధాలకు నాంది పలికిన శ్రీ రంగరాజు పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 2)

మార్కాపురం జిల్లా కంభం పట్టణంలోని శ్రీ రంగరాజు ఉన్నత పాఠశాల 2002 సంవత్సరం పదో తరగతి తెలుగు, ఇంగ్లీష్ మీడియం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎన్నో సంవత్సరాల అనంతరం ఒకేచోట కలుసుకున్న సహపాఠులు పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ సమ్మేళనంలో 50 మందికి పైగా పూర్వ విద్యార్థులు పాల్గొని తమ విద్యార్థి దశలోని అనుభవాలు, జ్ఞాపకాలు, స్నేహబంధాలను పరస్పరం పంచుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ పాత రోజుల్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఆటలు, పాటలు, వినోద కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగి సమావేశానికి మరింత ప్రత్యేకతను తీసుకువచ్చింది. 2002 బ్యాచ్ విద్యార్థులు పదో తరగతి పూర్తిచేసి వచ్చే ఏడాదికి 25 సంవత్సరాలు పూర్తికానున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రాథమిక ప్రణాళికలను రూపొందించారు. ఈ సందర్భంగా అందరూ కలిసి వేడుకలను విజయవంతం చేయాలని నిర్ణయించారు. సమ్మేళనాన్ని చీకటి సుధాకర్, ఆలంపల్లి అనిల్ సమన్వయంతో నిర్వహించగా, తోటి విద్యార్థుల సహకారంతో కార్యక్రమం విజయవంతమైంది. ఈ ఆత్మీయ కలయిక పాత స్నేహాలను మరింత బలోపేతం చేస్తూ పాల్గొన్న ప్రతి ఒక్కరికీ చిరస్మరణీయ అనుభూతిని మిగిల్చింది.

## వైఎస్ జగన్‌ను కలిసిన ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 2)

తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మంగళవారం దర్శి ఎమ్మెల్యే, జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్సీ హోదా కల్పించాలి జూన్ 30న జరిగే బహిరంగ సభకు తరలి రండి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 2)


ఎస్సీ హోదా కల్పించాలని జూన్ 30న జరిగే బహిరంగ సభకు తరలి రండి దళిత హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు చప్పిడి రవిశంకర్ మాట్లాడుతూ చర్చికి వెళ్తున్న షెడ్యూల్ కులాల వారికి ఎస్సీ హోదా కల్పించాలని జూన్ 30న మంగళవారం సాయంత్రం 6 గంటలకు అంబేద్కర్ భవనం నందు బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ సభకు ప్రకాశం జిల్లాలోని పాస్టర్లు, దళిత క్రైస్తవులు, కుల సంఘ నాయకులు, ప్రజా సంఘ నాయకులు, రాజకీయ నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఒ అబ్రాహాము, పాస్టర్ కె యేసుదాస్, పాస్టర్ ఎస్ ధనరాజు, ఎస్‌కె జిలాని, సురేష్, వెంకటరావు, పాల్గొన్నారు.

# మాదిగ మాన్యం భూమి అగ్రకుల రెడ్ల ఆక్రమణలో అలసత్వం పై జిల్లా కలెక్టర్, ఎస్పీలపై జాతీయ ఎస్సీ కమిషన్‌కు దళిత నేత నీలం ఫిర్యాదు

## 15 రోజుల్లో వివరణ ఇవ్వాలని కమీషన్ డైరెక్టర్ ఆదేశం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 2)**

సంతనూతలపాడు మాదిగ మాన్యం ఆక్రమించిన దుంపా సంగ్రామిరెడ్డి పై కేసు పెట్టకుండా ఆక్రమాలు నిరోధించకుండా పోలీసు,రెవెన్యూ అధికారులు అలసత్వం వహిస్తున్నందుకు ప్రకాశం జిల్లా కలెక్టర్, ఎస్పీలు వివరణ ఇవ్వాలని జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ బాబు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సంతనూతలపాడు మాదిగ మాన్యం హక్కుదారుడైన బొమ్మల దేవసహాయం ను హైదరాబాదు తీసుకొని వెళ్లి సర్వే నెంబర్ 306/1 లో గల మాదిగ మాన్యం ను కుట్ర పూర్వకంగా దుంపా కోటిరెడ్డి కుటుంబం ఆక్రమించుకున్న వైనాన్ని వివరించారు. 2012లో నే మాదిగ మన్యం 17 ఎకరాలు ఆక్రమించుకొని అమ్ముకుంటున్నారన్నారు. 2012వ సంవత్సరంలో సంతనూతలపాడు పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 89/ 2012 గా తప్పుడు కేసు పెట్టగా 2018 వ సంవత్సరంలో ఒంగోలు మెజిస్ట్రేట్ ఎక్సైజ్ కోర్టు దుంపా శ్రీలక్ష్మి,దుంపా సంగ్రామిరెడ్డి భూమి పై హక్కు లేదంటూ కేసు కొట్టేసారన్నారు. మరల అప్పటినుండి అనేక రకాలుగా పోలీసులు, రెవెన్యూ అధికారులతోటి మాదిగ మాన్యం భూమిలోకి హక్కు దారులైన మాదిగలను పోనీయకుండా వేధిస్తున్నారన్నారు. గత సంవత్సరం బొమ్మల దేవ సహాయం వేసుకున్న జొన్న పంటను ట్రాక్టర్లో,జెసిబిలతో దుంపా సంగ్రామరెడ్డి ముఠా ధ్వంసం చేసిందన్నారు. ఈ ఘటనపై సంతనూతలపాడు ఎస్సై అజయ్ బాబుకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయలేదు. కానీ దుంపా సంగ్రామిరెడ్డి బొమ్మల దేవ సహాయం తదితరుల పై పెట్టిన తప్పుడు కేసును క్రైమ్ నెంబర్ 97 /25 కేసుగా సంతనుతలపాడు ఎస్సై వేజెండ్ల అజయ్ బాబు అక్రమ కేసు కట్టారన్నారు. తరువాత ఈ సంవత్సరం జనవరి 21వ తేదీన మాదిగల మన్యంలో దుంపా కోటిరెడ్డి కుటుంబం అక్రమంగా బోరు వేశారన్నారు. తరువాత ఒంగోలు నుంచి కొంతమంది మనుషులు లను తీసుకొని వచ్చి పోలీసుల సహకారంతో హెడ్లైట్ల వెలుగులో పోలీసులు దగ్గరుండి ఫెన్సింగ్ వేయించారన్నారు. అడ్డుపడిన మాదిగ భూ హక్కుదారులను సంపుతామని బెదిరించారన్నారు. సంతనూతలపాడు పోలీస్ స్టేషన్ కూతవేటు దూరంలో మాదిగ మాన్యం అగ్రకుల రెడ్ల ముఠా ఆక్రమణ చేసుకుంటే బీహార్ పోలీసులు లాగా సంతనూతలపాడు ఎస్ఐ, పోలీసులు గానీ చోద్యం చూస్తున్నారు. మాదిగ మాన్యం దుంపా కోటిరెడ్డి భూ ఆక్రమణపై జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ సెల్ లో అర్జీలు ఇచ్చిన ప్రయోజనం లేదన్నారు. ఒంగోలు ఆర్టీవో విశ్వేశ్వరరావు, లక్ష్మీప్రసన్నలు ఆదేశించిన సంతనూతలపాడు తాసిల్దార్ లక్ష్మన్నారాయణరెడ్డి రెవిన్యూ కథలు చెబుతూ దుంపా సంగ్రామరెడ్డి ముఠాకు సపోర్ట్ చేస్తూ ,మాదిగలను మోసం చేశాడు అన్నారు. మాదిగ మాన్యం సర్వే జరగటానికి కూడా వీల్లేదని ఎండార్స్మెంట్ ఇచ్చారన్నారు. కావున సంతనూతలపాడు మాదిగ మాన్యం 19 ఎకరాల 17 సెంట్లు భూమిని ఆక్రమించుకున్న దుంపా సంగ్రామిరెడ్డి ముఠాపై ఎస్సీ, ఎస్టీ కేసు, ల్యాండ్ గ్రాబింగ్ కేసులు నమోదు చేయించి మాదిగ మాన్యం భూమి మాదిగలకు దక్కేలా ప్రకాశం జిల్లా కలెక్టర్ ఎస్పీలను ఆదేశించాలని జాతీయ కమిషన్ డైరెక్టర్ సునీల్ బాబుకు దళిత నేత నీలం నాగేందర్‌రావు ఫిర్యాదు చేశారు. ఇందుకు స్పందించిన జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ బాబు ప్రకాశం జిల్లా కలెక్టర్, ఎస్పీలకు వెంటనే మెయిల్ ద్వారా 15 రోజు లోపల స్వయంగా విచారణకు గాని, తమ ప్రతినిధులను కానీ, లేదా రిపోర్టు గాని పంపాలని ఆదేశించారు. జాతీయ ఎస్సీ కమిషన్‌ను కలిసిన వారిలో మాదిగ పరిరక్షణ సమితి కన్వీనర్‌లు పత్రా బంగారం, బొమ్మల వంశీ, మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాకుమాను రవి, మాల సభ కన్వీనర్ మేడికొండ మురళి, తదితరులు ఉన్నారు.



# అభయ ఆంజనేయ స్వామికి విశేష పూజలు



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జూన్ 2)**

అధిక జ్యేష్ఠ మాసంలోని రెండవ మంగళవారం పురస్కరించుకొని స్థానిక శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి మరియు అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయస్వామికి విశేష పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు వీరేశచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం, ఆకు పూజ, సింధూర అర్చన తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో పలువురు భక్తులు, ఉభయదాతలు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రత్యేక అభిషేక దాతలుగా ముచ్చర్ల సుధాకరరావు, వారి సతీమణి సుజాతమ్మ, తుమ్మలపెంట సురేష్‌బాబు సతీమణి జయ ప్రదాదేవి, తిరుపాలమ్మ, వారి కుమారుడు రామచంద్ర కుటుంబ సభ్యులు, యాదాల్ల జయ సింహరాజు సతీమణి కాత్యాయని కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ మాదాపూర్ వెంకటరమణ, హరి, అనిత్, ముచ్చర్ల ప్రవీణ్, ఆడిటర్ శివకుమార్, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# బద్వేల్ కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ ఈవోకు ఘన వీడ్కోలు

## నూతన ఈవోకు స్వాగతం



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జూన్ 2)**

బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్డులో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వీడ్కోలు, స్వాగత సత్కార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మే 31వ తేదీన ఆలయ ఈవోగా పదవీ విరమణ పొందిన రామలింగారెడ్డి కి వీడ్కోలు పలుకుతూ, నూతనంగా ఈవోగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణయ్య కు స్వాగతం పలుకుతూ ఆలయ శ్రీమద్ భగవద్గీత పారాయణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. బద్వేల్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్‌రావు (ఎం.వి.ఐ) పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో దేవస్థాన మాజీ చైర్మన్ బాదిరెడ్డి వెంకటరామి రెడ్డి ఆలయ అర్చకులు, సిబ్బంది, భగవద్గీత కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేసిన రామలింగారెడ్డి సేవలను కొనియాడుతూ, నూతన ఈవో కృష్ణయ్యకి ఆలయ కమిటీ తరపున ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భగవద్గీత కమిటీ ద్వారా నిర్వహించబడుతున్న కూచిపూడి నృత్య శిక్షణ మాస్టర్ సతీష్ ఆధ్వర్యంలో నృత్య విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని అధికారులను ఘనంగా సత్కరించారు. భక్తులు, కమిటీ సభ్యుల సమక్షంలో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా ముగిసింది.

# దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాల ధ్వంసం పై బూచేపల్లి ఆగ్రహం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 2)**

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలను ధ్వంసం చేయడాన్ని ప్రకాశం జిల్లా వైసీపీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆగ్రహ వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలు అభిమానించే నాయకులు రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు. విగ్రహాలను ధ్వంసం చేస్తూ కూటమి ప్రభుత్వం పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక 715 మంది పై హత్యాయత్నం చేశారని ఆరోపించారు. పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ ప్రభుత్వం అరాచక పాలన చేస్తుందని అన్నారు. డీజీపీ స్పందించి రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# కిమ్స్ హాస్పిటల్‌చే ఉచిత వైద్య శిబిరం

## కిమ్స్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధికి అత్యుత్తమ చికిత్స



షేక్ రఫీ

**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జూన్ 2)**

చిన్నగంజాం వైద్య రంగంలో మెరుగైన వైద్య సేవలను అందిస్తూ ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో వైద్య ప్రదాయినిగా పేరుగాంచిన ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు స్వర్గీయ ఆసోది అంజిరెడ్డి జ్ఞాపకార్థం మండలంలోని పెద్దగంజాం గ్రామంలోని రచ్చబండ వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం నందు డాక్టర్ రామాంజనేయులు, ఆప్తమెట్రిక్స్ స్వాతి, కిమ్స్ సిబ్బంది పాల్గొని ఉచిత ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు, కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించి గుండె కిడ్నీ పేషెంట్లకు తగు జాగ్రత్తలు చెప్పారు. ఈ సందర్భంగా కిమ్స్ హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ రఫీ మాట్లాడుతూ కిమ్స్ హస్పిటల్ ఆధ్వర్యంలో నూతనంగా క్యాన్సర్ హాస్పిటల్ నిర్మించి క్యాన్సర్ వ్యాధికి కూడా చికిత్స అందిస్తున్నట్టు తెలిపారు.ఇ రోజు నిర్వహించిన శిబిరంలో 250మందికి పైగా పెషంట్లు చికిత్స పొందారని రోగనిద్ధారణ జరిగిన 55 మందిని మేరుగైన చికిత్సకై ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ, ఈఎస్ఐ, ఈహెచ్ఎస్, ఈసిహెచ్ఎస్, రైల్వే, ఎఫ్సిఐ కార్డుల ద్వారా ఉచితంగా ఆపరేషన్ నిర్వహిస్తామని తెలిపారు. మా హస్పిటల్ నందు ప్రతి ఒక్కరికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తామని తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్ రామాంజనేయులు, కిమ్స్ హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ రఫీ, ఆప్తమెట్రిక్స్ స్వాతి, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.



# మూడు సంవత్సరాలు నిండిన ప్రతి బిడ్డను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలి

**కొండపి ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ విక్టోరియా రాణి**



(షణ్ముఖ వెలుగు, కొండపి, జూన్ 2)

అంగన్‌వాడీ పిలుస్తుంది జూన్ 1 నుండి 20వ తేదీ వరకు జరపవలసిన కార్యక్రమాలను ప్రతి అంగన్వాడీ కేంద్రంలోనూ మూడు సంవత్సరాలు కల్గిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రంలోనే చేర్పించాలని, వారికి పోషకాహారం, ఆటపాటలతో కూడిన విద్య నేర్పించడం జరుగుతుందిని సూపర్వైజర్ విక్టోరియా రాణి అన్నారు. ఆంగ్ల విద్యా బోధన కూడా జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు ర్యాలీ చేస్తూ, మానవహారం ద్వారా అంగన్వాడీలే ముద్దు మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట అనే నినాదాలతో అంగన్వాడీ పిలుస్తోందని కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రామ్మోహన్‌రావు, సెక్టార్ సూపర్వైజర్ విక్టోరియా రాణి, వెల్ఫేర్ అసిస్టెంట్ జయప్రకాష్, మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

# ఎఫ్ఎల్ఎన్ డీఆర్‌పీల ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం విజయవంతం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 2)

నగరంలోని రామచంద్ర మిషన్‌లో నిర్వహించిన ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) డీఆర్‌పీల ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణా కార్యక్రమాన్ని గుంటూరు రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్జేడీ) లింగేశ్వర్ రెడ్డి, మార్కాపురం జిల్లా విద్యాశాఖ అధికారి సామా సుబ్బారావు సందర్శించి శిక్షణ పొందుతున్న డీఆర్‌పీలతో ముచ్చటించి విలువైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆర్జేడీ లింగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నిపుణ్ భారత్ లక్ష్యాల సాధనలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు



## ఉపాధ్యాయులు అంకితభావంతో నిపుణ్ భారత్ లక్ష్యాలను సాధించాలి

**ఆర్జేడీ లింగేశ్వర్‌రెడ్డి**

చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలను సమర్థవంతంగా అభివృద్ధి చేయాలని సూచించారు. విద్యార్థుల అభ్యాసాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అవసరమైన వసతులు, సౌకర్యాలు కల్పిస్తోందని తెలిపారు. మార్కాపురం జిల్లా డిఈఓ సామా సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థి కేంద్రిత విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. డిజిటల్ పరికరాల వినియోగంతో బోధనను మరింత అర్థవంతంగా చేయాలని, తమ జ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఎక్కువ పుస్తకాలు చదవడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ ఐదు రోజుల శిక్షణలో అనుభవజ్ఞులైన కేఆర్పీలు తెలుగు, ఆంగ్లం, గణితం, జాతీయ విద్యా విధానం-2020 (ఎన్ఈపీ-2020), టీఏఆర్ఎల్, దీక్ష, మిస్ కాన్సెప్ట్స్, కరిక్యులర్ గోల్స్ అండ్ కంపిటెన్సీస్ వంటి అంశాల పై డీఆర్‌పీలకు సమగ్ర శిక్షణ అందించారు. శిక్షణా కాలంలో ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి సి వి రేణుక, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ దాసరి అనిల్ కుమార్ హాజరై శిక్షణార్థులకు విలువైన సూచనలు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 4వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నియోజకవర్గ స్థాయిలో ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఏఎంఓ నాగేంద్ర నాయక్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మండల విద్యాశాఖ అధికారి కిషోర్ కుమార్, శిక్షణ పరిశీలకురాలు సౌజన్య, కేఆర్పీలు అగ్రిబోయిన రాంబాబు, అంబటి బ్రహ్మయ్య, రాజేష్, వీరభద్రం, ప్రకాశం, మార్కాపురం జిల్లాల డిఆర్‌పిలు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలు, ఆన్లైన్ చాటింగ్‌ల పై అవగాహన



(షణ్ముఖ వెలుగు, కొండపి, జూన్ 2)

మండలంలోని కొండేపి సచివాలయంలో మంగళవారం కిశోరీ వికాసం సమ్మర్ క్యాంపులో భాగంగా సైబర్ నేరాలు, ఆన్‌లైన్ ఛాటింగ్‌ల పైన కిషోరి బాలికలకు, బాలురకు ఇంటర్నెట్ గురించి, ఆన్లైన్ చాటింగు, వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచటం, ఓటిపిలు విషయంలో కానీ, అకౌంట్ల విషయంలో కానీ ఎంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూపర్వైజర్ విక్టోరియా రాణి కిషోరి బాలికలకు, బాలురకు, వారి యొక్క పేరెంట్స్‌కు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ రామ్మోహన్ ప్రసంగిస్తూ ఆన్‌లైన్‌లో వచ్చేటువంటి ఫేక్ కాల్స్ నమ్మి ఓటిపిలు చెప్పవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ జయప్రకాష్, అంగన్వాడీ కార్యకర్తలు, కిషోరి బాలికలు, బాలురు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ భద్రతపై విద్యార్థులకు అవగాహన



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జూన్ 2)

సైబర్ భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ రిజ్వాన అన్నారు. జెడ్ మేకపాడు చెన్నిపాడు, మాలెపాడు గ్రామాలలో మంగళవారం కిషోరి వికాసం భాగంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు సైబర్ పద్ధతిపై అవగాహన కల్పించారు. రిజ్వానా మాట్లాడుతూ ఇంటర్నెట్ ను సురక్షితంగా బాధ్యతాయుతంగా సానుకూలంగా వినియోగించాలని, ఇంటర్నెట్ వల్ల విద్య సమాచార మార్పిడి వ్యాపారం వంటి అనేక లాభాల ఉన్నప్పటికీ సైబర్ మోసాలు డేటా చోరీ ఆన్లైన్ వేధింపులు ఫేక్ న్యూస్ వంటి ప్రమాదాలు కూడా జరుగుతాయని తెలిపారు. విద్యార్థులు యువత తల్లిదండ్రులు సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్తలు సత్యవతి, పద్మ, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 2)

ఉపాధి హామీ పథకం పాత పద్ధతిలోనే కొనసాగించాలని సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్ కోరారు. ఇటీవల పాలక ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యలకు పూనుకుంటున్నాయని పేర్కొన్నారు. అందులో భాగంగానే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను పేరు మార్చి విబిజి రాంజీ అనే స్కీమ్‌ను కొత్తగా తీసుకొచ్చారన్నారు. ఈ స్కీమ్‌లో ఉపాధి కూలీలకు రెండుసార్లు మాస్టర్ వేసే విధానం, ఫేస్ యాప్ ను ఈ పథకంలో తీసుకురావటం, ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వాటాను కుదించి 60 శాతం నిధులను మాత్రమే ఇస్తామని పేర్కొనడం జరిగిందన్నారు. దీని వలన ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేయబడుతుందని కూలీలకు వివరించారు. ఉపాధి హామీ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో 10 వేల కోట్లు కేటాయించాలని, 700 కూలి ఇవ్వాలని, 200 రోజులు పని కల్పించాలని, ఫేస్ యాప్‌ని రద్దు చేయాలని జీవీబీ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని ఆత్మకూరు గ్రామంవద్ద చినిగేవారిపాలెం పంటకాలువలో పూడికతీత పనులు చేస్తున్న ఉపాధి పని ప్రదేశాన్ని పర్యటించి, ఉపాధి కూలీలను ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ మాట్లాడారు. ఈ పర్యటనలో పలువురు మెట్లు సాల్మన్, జాన్సన్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడుకు చెందిన ముగ్గురి ఆచూకీ కోసం కుటుంబ సభ్యుల విన్నపం





## తండ్రి, కుమారుడు, వృద్ధ మహిళ 2022 నుంచి కనిపించట్లేదని ఫిర్యాదు ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 2)

తమిళనాడు రాష్ట్రానికి చెందిన తండ్రి, కుమారుడు, వృద్ధ మహిళ గత మూడున్నర సంవత్సరాలుగా కనిపించకుండా పోయిన ఘటనలో ప్రజల సహకారం కావాలని తమిళనాడు వెల్లూరు రేంజ్ క్రైం బ్రాంచ్ సీఐడీ అధికారులు విజ్ఞప్తి చేశారు. తమిళనాడు రాష్ట్రంలోని రాణిపేట జిల్లా అరక్కోణం రోడ్డు పరిధిలోని సోలింఘర్ గ్రామానికి చెందిన డి రాజేష్ కుమార్ ఆయన కుమారుడు ఆర్ సశ్వంత్ రాజేష్, తల్లి డి లలితలు 2022 నవంబర్ 13 నుంచి కనిపించకుండా పోయినట్లు వెల్లూరు సీబీసీఐడీ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైనట్లు తమిళనాడు వెల్లూరు రేంజ్ క్రైం బ్రాంచ్ సీఐడీ డీఎస్పీ బి సురేష్ పాండ్యన్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ ఘటన పై డి రాజేష్ కుమార్ భార్య ఆర్ సూర్య ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. కుటుంబ సమస్యల కారణంగా డి రాజేష్ కుమార్ తన కుమారుడు, తల్లిని వెంట తీసుకుని వెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు వెల్లడించారు. అప్పటి నుంచి భర్త, కుమారుడు, అత్త ఆచూకీ తెలియక కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. కుటుంబంలో ఏవైనా అపార్థాలు, మనస్పర్థలు ఉన్నా వాటిని పెద్ద మనసుతో క్షమించి, గత విషయాలను మరచి మళ్లీ అందరం కలిసి సంతోషంగా జీవించాలని కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. కుటుంబ సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుని తిరిగి ఇంటికి రావాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. పై ముగ్గురిలో ఎవరైనా ఎక్కడైనా కనిపించినా లేదా వారి ఆచూకీ తెలిసినా సమీప పోలీస్ స్టేషన్కు లేదా కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సమాచారం కోసం క్రైం బ్రాంచ్ సీఐడీ ఫోన్ నంబర్లు 98658 68988, 94981 05739, 0416-2263834 లను సంప్రదించవచ్చని తెలిపారు. అలాగే కుటుంబ సభ్యులైన పెద్ద అక్క 83309 43925, చిన్న అక్క 96771 36687, భార్య సూర్య 63749 27726 నంబర్లకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.



# పోలీస్ అధికారులకు కూలింగ్ కళ్ళద్దాలు అందజేసిన ప్రత్తిపాటి

(షణ్ముఖ వెలుగు, చిలకలూరిపేట, జూన్ 2)

చిలకలూరిపేట పట్టణంలోని శ్రీ శంకర్ నేత్రాలయం వారి ఆధ్వర్యంలో చిలకలూరిపేట పరిధిలోని రూరల్, టౌన్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న వివిధ హోదాలలో పోలీస్ అధికారులకు ఉచితంగా కూలింగ్ కళ్ళద్దాలను మాజీమంత్రి, ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్‌లో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ వేసవి కాలంలో పోలీస్ అధికారులు బయట ఎండలకు పని చేస్తూ ఉంటారు అలాంటి వారికి విలువైన ఉచితంగా కూలింగ్ కళ్ళద్దాలు అందించాలి అన్న ఆలోచన రావటం సంతోషకరమని వారిని అభినందించారు. వేసవిలో ఎండదెబ్బ తగలకుండా అందరూ జాగ్రత్తగా ఉండాలని ప్రత్తిపాటి తెలిపారు. అందరూ ప్రజా సేవలో తమవంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ శంకర కంటి వైద్యులు నడమానూరి శివరామకృష్ణ (డివోఏ), పట్టణ, రూరల్ సీఐలు రమేష్, సుబ్బానాయుడు, వివిధ హోదాలలో ఉన్న టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 6న కనిగిరిలో అంబేడ్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 2)

కనిగిరిలోని అమరావతి గ్రౌండ్ లో అంబేద్కర్ విగ్రహ డెవలప్మెంట్ కమిటీ సమావేశం మంగళ వారం ఉదయం జరిగింది. ఈ నెల 6న కనిగిరిలో ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడి కమిటీ వారు తెలిపారు. కార్యక్రమానికి కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ మంత్రివర్యులు చిరాగ్ పాస్వాన్, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, పలువురు ఆహ్వానిత ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు హాజరుకానున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. 25 వేల మందికి పైగా ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరుకానున్నారని, గిన్నిస్ వరల్డ్ రికార్డులో కార్యక్రమం నమోదయ్యే విధంగా చర్యలు చేపడుతున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కులాలు, మతాలకు అతీతంగా ప్రజలు తరలివచ్చి, మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కనిగిరి అంబేద్కర్ అభివృద్ధి కమిటీ పిలుపునిచ్చారు.

# గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 2)

మండల కేంద్రమైన ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా మంగళవారం విద్యార్థులతో ముందుగా పుస్తక పఠనం చేపించి అనంతరం పిల్లలో మానసిక ఆనందం కోసం క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు సెయింట్ జోసఫ్ ఇంగ్లిష్ స్కూల్ ఇంగ్లీష్ టీచర్, ఆలయగాయపాలెం గ్రామ నివాసి కోమట్ల వెంకటేశ్వర్లు పిల్లలకు స్నాక్స్, శీతల పానీయాలు అందించి పిల్లల ప్రేమకు పాత్రులయ్యారు. వారికి గ్రంథపాలకుడు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మొత్తం 40 మంది విద్యార్థులు హాజరైనట్లు గ్రంథాలయ పాలకుడు డి కోటేశ్వరరావు తెలియజేశారు.

# మందుబాబులకు జరిమానా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 2)

ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఉత్తర్వుల మేరకు విజుబుల్ పోలీసింగ్, వాహన తనిఖీలలో భాగంగా ఒంగోలు ట్రాఫిక్ పోలీస్ వారు చెక్ చేస్తుండగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిలో 17 మందిని మంగళవారం కోర్టులో హాజరుపరిచినట్లు ఒంగోలు ట్రాఫిక్ సిఐ సిహెచ్ హాజరత్తయ్య ఓ ప్రకటనలో తెలిపారు. 17 మంది వాహనదారులకు ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున రూ.1,70,000 జరిమానా విధించినారని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాలు నడపరాదని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, వాహనాలను అతి వేగంగా నడపరాదని, మైనర్ డ్రైవింగ్ చేయరాదని, వాహనదారులందరూ ఎంవి యాక్ట్ రూల్స్ పాటించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.

# పోషకాల గని.. తర్బూజా



సీజన్‌ను బట్టి మన జీవనశైలిలోనూ కొన్ని మార్పులు చేసుకోవాలి. ప్రత్యేకించి వేసవి కాలంలో శరీరానికి చలువనిచ్చే పండ్లను, కూరగాయలను ఆహారంలో తప్పకుండా భాగం చేసుకోవాల్సిందే. కాలానుగుణంగా లభించే పండ్లను అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో నీటి స్థాయులు పెరగడమే కాకుండా కాలక్రమేణా రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఇక ఎండ వేడిమి నుంచి శరీరానికి తక్షణ శక్తినందించే పండ్లు ఎన్నో ఉన్నప్పటికీ తర్బూజా ప్రత్యేకత వేరని చెబుతున్నారు.

పోషకాలు పుష్కలం!

ఈ పండులోని వివిధ పోషకాలు శరీరంలో నీటి స్థాయులను పెంచి డీహైడ్రేట్ కాకుండా కాపాడతాయి. ఇందులోని ఫైబర్ జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరిచి మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

తర్బూజాలో విటమిన్-ఎ కూడా అధికంగా ఉంటుంది. ఇది కంటి సమస్యలను దూరం చేయడమే కాకుండా కంటి చూపు సామర్థ్యాన్ని పెంచుతుందట.

క్యాలరీలు తక్కువగా ఉండే ఈ పండును ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీర బరువును నియంత్రించుకోవడంలో సహాయపడుతుంది.

ఈ పండుని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుందట.

ఈ పండులోని పోషకాలు ఒత్తిడి, ఆందోళన సమస్యలను తగ్గించడమే కాకుండా కురుల సంరక్షణకు కూడా ఉపయోగపడతాయంటున్నారు నిపుణులు.

ఇన్ని ప్రయోజనాలున్నందుకే సమ్మర్‌లో ఈ పండును కచ్చితంగా డైట్‌లో చేర్చుకోవాలంటున్నారు నిపుణులు.

# వేసవిలో చలువ చేసేందుకు..

ఎండలు మొదలయ్యాయి. వాతావరణంలో వేడి పెరిగే కొద్దీ తరచూ పెదాలు ఎండిపోవడం, నాలుక తడారిపోవడం సహజమే! ఇది క్రమంగా డీహైడ్రేషన్ సమస్యకు దారితీస్తుంది. ఇలాంటప్పుడు మంచి నీటిని మరింత రుచిగా తయారుచేసుకొని తాగితే ఈ సమస్యను సులువుగా అధిగమించచ్చు.. తద్వారా శరీరానికి చలువ కూడా చేస్తుంది.

ఎండలు మొదలయ్యాయి. వాతావరణంలో వేడి పెరిగే కొద్దీ తరచూ పెదాలు ఎండిపోవడం, నాలుక తడారిపోవడం సహజమే! ఇది క్రమంగా డీహైడ్రేషన్ సమస్యకు దారితీస్తుంది. ఇలాంటప్పుడు మంచి నీటిని మరింత రుచిగా తయారుచేసుకొని తాగితే ఈ సమస్యను సులువుగా అధిగమించచ్చు.. తద్వారా శరీరానికి చలువ కూడా చేస్తుంది.

కొన్ని రకాల పండ్లు, కూరగాయలు, తులసి, పుదీనా లాంటి ప్రత్యేకమైన ఆకులు నీటిలో వేయడం వల్ల వాటిలోని యాంటీ ఆక్సిడెంట్‌లు, ఖనిజాలు నీటిని మరింత శక్తిమంతంగా మారుస్తాయంటున్నారు నిపుణులు. ఇవి డీహైడ్రేషన్ నుంచి కాపాడటమే కాకుండా శరీరంలోని మలినాలనూ తొలగిస్తాయి.? సన్నగా గుండ్రంగా తరిగిన కీరా ముక్కలు, నిమ్మకాయ ముక్కలు,



కొన్ని పుదీనా లేదా తులసి ఆకులు నీటిలో వేయాలి. మంచినీటికి బదులుగా వీటిని తాగడం వల్ల డీహైడ్రేషన్ దరిచేరదు. అంతేకాదు.. నిమ్మకాయలోని ఎలక్ట్రోలైట్లు శరీరానికి శక్తినిచ్చి రోజంతా ఉత్సాహంగా ఉండేలా చేస్తాయి.

గుప్పెడు వట్టి వేర్లను శుభ్రం చేసి, ఒక నెట్‌క్లాత్‌లో వదులుగా కట్టి మంచినీటిలో వేయాలి. లేదా నేరుగా నీటిలో వేసి, వట్టి వేర్లు నీటి అడుగుకు చేరగానే పైన తేలిన నీటిని మంచినీళ్ల బదులుగా తాగితే శరీరంలోని వేడి తగ్గుతుంది. ఈ చిట్కా ఒత్తిడినీ దూరం చేస్తుందట. లీటరు నీటికి అర కప్పు చొప్పున పుచ్చకాయ ముక్కలు వేయాలి. అలాగే ఇందులో నాలుగు కీరా ముక్కలు, కొన్ని పుదీనా ఆకులు చేర్చాలి. మండే ఎండల్లో సైతం ఇది మీ శరీరాన్ని చల్లబరుస్తుంది. ముక్కలుగా చేసిన స్ట్రాబెర్రీ, గుండ్రంగా తరిగిన నారింజ ముక్కల్ని నీళ్లలో వేసుకొని తాగితే డీహైడ్రేషన్ తగ్గడమే కాకుండా.. శరీరానికి 'సి' విటమిన్ అందుతుంది. అంతేకాదు.. చర్మం కాంతివంతంగానూ మారుతుందట. గులాబీ రేకులను నీటిలో వేసి.. ఈ నీటిని తాగితే శరీరంలోని అధిక వేడి అదుపులోకి వస్తుందని చెబుతున్నారు నిపుణులు.



# చెమటతో తిప్పలా?



ఎండలో పొరపాటున బయట అడుగుపెట్టామంటే చాలు... చెమటతో ఒళ్లంతా తడిసిపోతుంది. శరీరానికి పట్టింది కాసేపటి ఆరిపోతుంది. కురులతోనే సమస్య. ఓ పట్టాన ఆరదు. పైగా దుర్వాసన, ఇన్‌ఫెక్షన్లు. తిప్పలు తప్పాలంటే... ఈ చిట్కాలు ప్రయత్నించండి.

ఎండలో పొరపాటున బయట అడుగుపెట్టామంటే చాలు... చెమటతో ఒళ్లంతా తడిసిపోతుంది. శరీరానికి పట్టింది కాసేపటి ఆరిపోతుంది. కురులతోనే సమస్య. ఓ పట్టాన ఆరదు. పైగా దుర్వాసన, ఇన్‌ఫెక్షన్లు. తిప్పలు తప్పాలంటే... ఈ చిట్కాలు ప్రయత్నించండి. తలలో చెమట తగ్గాలంటే ముందు చేయాల్సింది కేశ ఉత్పత్తులను మార్చడమే. ఈకాలం జిడ్డుగా ఉండే నూనెలు, క్రీమీ షాంపూలకు దూరంగా ఉండాలి. వీటికి మాడునుంచి విడుదలయ్యే నూనెలు, దుమ్మూ చేరి సూక్ష్మజీవులకు ఆవాసాలుగా మారతాయి. కాబట్టి, నీటి, జెల్ ఆధారిత షాంపూలను ఉపయోగించాలి. ఎండ వేడి నుంచి తప్పించుకోవడానికి చల్లదనం కోసం వెదుకుతుంటాం కదా! కురులకీ అది అవసరమే. అందుకని తలస్నానానికి ముందు కలబంద గుజ్జును కానీ, పుదీనా రసాన్ని కానీ మాడుకి పట్టించండి. ఇవి ఇన్‌ఫెక్షన్లను దూరంగా ఉంచడంతోపాటు, మాడునీ తాజాగా ఉంచుతాయి. ప్రతి రెండు రోజులకోసారి తలస్నానం తప్పనిసరి. అప్పుడు మాడు శుభ్రంగా ఉంటుంది. అయితే కురులు పూర్తిగా ఆరాకే జడ వేసుకోవాలి. జడనీ వీలైనంత వదులుగా వేసుకోండి. తలమీద నేరుగా పడే ఎండ కూడా చెమటకి కారణమే. కాబట్టి, ఎండలోకి వెళు_న్నప్పుడు కాటన్, గాలి ప్రసరణ బాగుండే వస్త్రాలు లేదా టోపీతో తలని కవర్ చేయడం అలవాటు చేసుకుంటే మంచిది. చెమట నుంచి పూర్తిగా తప్పించుకోవడం కష్టం. కానీ కొన్ని జాగ్రత్తలతో సమస్యల నుంచి తప్పించుకోవచ్చు. కురులనీ ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ప్రయత్నించండి మరి.

# రోజ్ వాటర్ ఇలా కూడా



సౌందర్య పోషణకి వంటింటి చిట్కాలు పాటించే వాళ్ల దగ్గర తప్పక ఉండేదేదంటే రోజ్ వాటరే గుర్తొస్తుంది కదూ! దీన్ని ఫేస్ ప్యాక్‌లకే కాదు.. ఇంకా చాలా రకాలుగానూ వాడొచ్చని తెలుసా?

సౌందర్య పోషణకి వంటింటి చిట్కాలు పాటించే వాళ్ల దగ్గర తప్పక ఉండేదేదంటే రోజ్ వాటరే గుర్తొస్తుంది కదూ! దీన్ని ఫేస్ ప్యాక్‌లకే కాదు.. ఇంకా చాలా రకాలుగానూ వాడొచ్చని తెలుసా?

జుట్టు నిర్జీవంగా, గడ్డిలా కనిపిస్తోందా? అయితే రోజ్ వాటర్ స్ప్రే చేసి, ఆపై నెమ్మదిగా దువ్వండి. తేమ అంది, కురులు మెరుస్తాయి. మెత్తగా నిగనిగలాడుతూ కనిపించాలంటే గులాబీ నీటికి కొన్ని చుక్కలు ఆర్గాన్ ఆయిల్‌ని కలిపితే సరి.

సరిగా నిద్ర లేకపోయినా... బాగా అలసిపోయినా ఆ ప్రభావం కనిపించేది కళ్ల దగ్గరే కదూ! రోజ్ వాటర్‌ని కాసేపు ఫ్రిజ్‌లో ఉంచండి. తరవాత బయటకు తీసి, కాటన్ ప్యాడ్ మీద చిలకరించండి. ఆపై వాటిని కళ్లమీద ఉంచి, కాసేపు విశ్రాంతి తీసుకుంటే సరి. కళ్ల వాపు, ఎర్రదనం, అలసట... అన్నిటినీ మటుమాయం చేస్తుంది.

ఎండ వేడి, ఏసీ చల్లదనం ఏవైనా ముఖాన్ని నిర్జీవంగా మారుస్తాయి. అలాంటప్పుడు ముఖమ్మీద దీన్ని స్ప్రే చేసుకోండి. తేమను అందించడమే కాదు... తాజాగానూ మారుస్తుంది. పైగా మేకప్ వేసుకున్నా పనిచేస్తుంది. మిస్ట్‌లా పనికొస్తుంది కాబట్టి, బ్యాగులో తప్పక ఉంచుకోండి మరి.

ఎండలో కాసేపు ఉంటే చాలు చర్మం ఎర్రబడిపోతుంది చాలామందికి. ఆపై దురద, మంట. అలాంటప్పుడు చర్మాన్ని మరింత ఇరిటేట్ చేయని, ఇన్‌ఫ్లమేషన్ పెంచని పరిష్కారాలు కావాలా? అయితే రోజ్‌వాటర్‌ని కలబంద గుజ్జుతో కలిపి రాస్తే చాలు.

లిప్‌బామ్ ఎంత రాసినా ప్రయోజనం లేదా? ముందు కాస్త రోజ్‌వాటర్ పట్టించి, తరవాత లిప్‌బామ్ రాయాలి. దీనివల్ల తేమ ఎక్కువసేపు ఉంటుంది. పెదాలూ మృదువుగా కనిపిస్తాయి.

# కళ్ల కింద నల్లటి వలయాలు తగ్గాలంటే..



కళ్ల కింద నల్లటి వలయాలు.. చాలామందిని ఇబ్బంది పెట్టే సమస్యల్లో ఇది కూడా ఒకటి. అయితే ఈ సమస్యను కొన్ని సహజ చిట్కాలతోనే తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు.

కళ్ల కింద నల్లటి వలయాలు.. చాలామందిని ఇబ్బంది పెట్టే సమస్యల్లో ఇది కూడా ఒకటి. అయితే ఈ సమస్యను కొన్ని సహజ చిట్కాలతోనే తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు.


కారణాలేమిటి?నిద్రలేమి, అలసట, కంప్యూటర్/మొబైల్ ఎక్కువసేపు వాడడం, ఒత్తిడి, పోషకాహార లేమి, తగినన్ని నీళ్లు తీసుకోకపోవడం.. ఇలా చాలా అంశాలు కళ్ల కింద నల్లటి వలయాలకు కారణం కావచ్చంటున్నారు నిపుణులు. అదేవిధంగా హైపర్ పిగ్మెంటేషన్, వృద్ధాప్యం, ఎగ్జిమా, కొన్ని రకాల ఎలర్జీలు, ఎండలో ఎక్కువగా తిరగడం, మేకప్ పూర్తిగా తొలగించుకోకపోవడం.. వంటి కారణాల వల్ల కూడా కళ్ల కింద చర్మం నల్లగా మారే అవకాశం ఉందంటున్నారు.

**ఈ మార్పులు తప్పనిసరి!**

ఈ సమస్య పరిష్కారం కోసం జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవాలి. పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడంతో పాటు రోజూ కనీసం 7-8 గంటలు కంటి నిండా నిద్ర పోవాలి. ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల వినియోగాన్ని తగ్గించాలి. ఒత్తిడి, ఆందోళనల నుంచి దూరంగా ఉండాలి. ఇందుకోసం ధ్యానం, యోగా.. మొదలైన వాటిని జీవనశైలిలో భాగం చేసుకోవాలి అని సూచిస్తున్నారు నిపుణులు.

**ఈ సహజ చిట్కాలతో..**

ముఖాన్ని శుభ్రపరచుకోవడం కోసం చర్మతత్వానికి సరిపడే సబ్బులను ఎంచుకోవాలి. మధ్యాహ్నం లంచ్ తర్వాత చాలామందికి నిద్ర ముంచుకొస్తుంటుంది. అయితే పని వల్లో, ఇతర కారణాల వల్లో ఆ నిద్రను ఆపుకోవడం.. లేదా కాఫీ, టీలతో నిద్రను దూరం చేసుకోవడం చేస్తుంటారు. ఇది మంచిది కాదు. ఇంట్లో ఉండే వారు వీలైతే మధ్యాహ్న సమయంలో కాసేపు కునుకు తీయడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగవుతుంది. అయితే అది అరగంటకు మించకుండా చూసుకోవడం మంచిది. అర్ధరాత్రి వరకు మేల్కొనకుండా సాధ్యమైనంత త్వరగా నిద్రకు ఉపక్రమించాలి. దీనివల్ల కళ్లపై ఒత్తిడి తగ్గుతుంది. ఒత్తిడి, ఆందోళన కలిగించే వ్యక్తులు, వస్తువులకు పూర్తి దూరంగా ఉండాలి. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల వాడకాన్ని తగ్గించాలి.యితే కళ్ల కింద నల్లటి వలయాలు ఒక్కోసారి అంతర్లీనంగా ఉండే కొన్ని ఆరోగ్య సమస్యలకు కూడా సంకేతం కావచ్చు. అందువల్ల పైన చెప్పిన చిట్కాలు పాటించినా సమస్య తగ్గకపోతే.. అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్య నిపుణులను సంప్రదించాలి.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com